


నాచారంలో జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డికి మద్దతు తెలిపి, సన్మానించి జ్ఞాపికను అందజేస్తున్న గౌడ సంఘం నేతలు



చిలుకానగర్‌లోని చేపల మార్కెట్‌లో ప్రచారం చేస్తున్న అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, పార్టీ నేతలు

# ప్రచారం ఉధృతం.. బండారికి పెరుగుతున్న మద్దతు

రామంతాపూర్, నవంబర్ 26 : ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ఉధృతంగా కొనసాగుతున్నది. ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డితోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరుతున్నారు. ఇందులో భాగం గా ఆదివారం నియోజకవర్గంలో ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టారు. ఈ క్రమం లో అభ్యర్థి బండారి లక్ష్మా రెడ్డికి పలు సంఘాలు మద్దతు తెలిపాయి. నాచారం గీతా పారిశ్రామిక సంఘం, తదితర కుల సంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపాయి. మేడల మల్లికార్జున్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బండారిని ఘనంగా సన్మానించారు. బండారికి మద్దతు తెలుపుతున్నట్లు గీతా కార్మిక సంఘం ఏకగ్రీవంగా తీర్మానించింది. బండారి మాట్లాడుతూ.. గౌడల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం గౌడులకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని... కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

***మాదగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో.***

చిలుకానగర్‌లో మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎస్సీల సంక్షేమానికి ఎంతో కృషి చేసిందని, కారుగుర్తుకు ఓటు వేయాలన్నారు. ఈ సందర్భంగా మాదిగ సంక్షేమ సంఘం బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బన్నాల ప్రవీణ్, పల్లె నర్సింగ్‌రావు, మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు పార్నంది నర్సింగ్ రావు, రాంచందర్, అశోక్, వీబీ నర్సింహా, బలరాం, నర్సింహా, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

***బీఆర్ఎస్‌లో చేరికలు..***

ఆడబిడ్డ సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. రామంతాపూర్ పుకట్ నగర్‌కు చెందిన 150 మహిళలు రాగిడి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పా ర్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు డాక్టర్ బీవీ చారి, సోమిరెడ్డి, కాలేరు నవీన్, మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, కైసర్, కదీర్, అబ్బు, యూసుప్, శంకర్, మోసిన్, షానూర్, ఫరూక్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఇంద్రానగర్‌లో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేశారు.

## ఉప్పల్ నియోజకవర్గంలో జోరుగా బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం..



ఉప్పల్ ఇంద్రానగర్‌లో ప్రచారం చేస్తూ మహిళను ఓటు అడుగుతున్న బండారి లక్ష్మారెడ్డి



పార్టీ నేత రాగిడి లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నవరంగ్‌గూడ వాసులు




రామంతాపూర్ గాంధీనగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేత తిప్పని సంపత్ కుమార్



నాచారంలో ఓటర్లకు మ్యానిఫెస్టో చూపిస్తూ ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతి.



రామంతాపూర్‌లో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న

## అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలి

రామంతాపూర్, నవంబర్ 26 : ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ని గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు ప్రచార జోరు పెంచారు. ఇందులో భాగంగా ఆదివారం నాచారంలో కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ , రామంతాపూర్‌లో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావులు ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. మ్యానిఫెస్టోను ఓటర్లకు చూపిస్తూ ప్రచారం చేశారు. ఈకార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బండారిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం

### గౌడ సంక్షేమ సంఘం నేతలు



బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతు తెలుపుతున్న మీర్‌పేట్ డివిజన్ గౌడ సంక్షేమ సంఘం నేతలు

మల్లాపూర్, నవంబర్ 26 : తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ గౌడ కులస్తులకు సముచిత న్యాయం కల్పిస్తూ అన్ని విధాలుగా ఆదుకుంటున్నారని ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ , చైతన్యనగర్ కాలనీలోని గౌడ సంక్షేమ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశానికి కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి ఆయన హాజరైయ్యారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేసి.. అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు కృష్ణగౌడ్, బాలయ్యగౌడ్, ముత్యం వెంకన్నగౌడ్, టి. కృష్ణగౌడ్, మురారిగౌడ్, మల్లేష్‌గౌడ్, వెంకటయ్యగౌడ్, ఎట్టయ్యగౌడ్, హన్‌మాన్‌దాస్ గౌడ్, సత్తయ్యగౌడ్, అశోక్‌గౌడ్, సాయన్నగౌడ్, దూసరి నవీన్‌గౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, నర్సింహగౌడ్, భూపాల్‌గౌడ్, శ్రీనుగౌడ్, అంజయ్యగౌడ్, శోభగౌడ్, లక్ష్మిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం..




నెహ్రూనగర్‌లో దివ్యాంగుడిని కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్, నవంబర్ 26 : ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మల్లాపూర్ డివిజన్, నెహ్రూనగర్ బస్తీలోని 1,2,3 బ్లాక్‌లలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్, రాజీవ్‌నగర్ బస్తీలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్ కరిపె, నాయకులు



ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్, వెంకటేశ్వరనగర్ కాలనీలో బీఆర్ఎస్ మహిళలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న బీఆర్ఎస్ మహిళా నేత వేముల భవానీ. శోభగౌడ్, లక్ష్మీగౌడ్, తదితరులు